క్లుప్తంగా

రమేష్ మృతి పార్టీకి తీరనిలోటు



రమేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నిడమనూరు : రమేష్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని వేంపాడ్‌లో శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన పోతుగంటి రమేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట ఎన్ఆర్ఐ, బీఆర్ఎస్ నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, అంకతి వెంకటరమణ, శంకర్, వెంకటరెడ్డి, ఆంజనేయులు, పరమేష్, సుజయ్ ఉన్నారు.

టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా కృష్ణయ్య

దేవరకొండ : నియోజకవర్గ పరిధిలోని పీఏపల్లి మండలానికి చెందిన వస్కుల కృష్ణయ్యను నియోజకవర్గ టీ టీడీపీ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ శుక్రవారం హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి జైవీర్‌రెడ్డి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జైవీర్‌రెడ్డి

హాలియా : అనుముల మండలంలోని కొత్తపేట నిగూడెం మాజీ సర్పంచ్ సీత సర్వయ్య గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కాంగ్రెస్ యువ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి శుక్రవారం పట్టణంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జైవీర్‌రెడ్డి సర్వయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా బాధిత కుటుంబాన్ని ఆవుల పురుషోత్తం యాదవ్ పరామర్శించారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు పసునూరి సుధాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, పేర్ల రవి, నాగరాజు మార్కెట్ డైరెక్టర్ పోషం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రిక్కల వెంకట్‌రెడ్డి, పసుల ప్రసాద్‌యాదవ్, నాగరాజు, శంకర్ తదితరులు ఉన్నారు.

లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలి



సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : పదోతరగతి పరీక్ష పేపర్ లీకేజీకి కారణమైన బండి సంజయ్‌తో పాటు ప్రతిఒక్కరిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ అన్నారు. పరీక్షా పేపర్ లీకేజీపై శుక్రవారం నిరసన వ్యక్తం చేసిన అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లీకేజీలపై ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడమే తప్ప వాస్తవాలను ప్రజల ముందు ఉంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు తెలపాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌నాయక్, శివ, తరుణ్, సూర్య, ఉపేందర్, కనకసాయి, కిరణ్, కిశోర్, సునీల్‌రెడ్డి, గౌతం తదితరులున్నారు.

నేడు వందే భారత్ రైలు ప్రారంభం

నల్లగొండ టూటౌన్ : సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందే భారత్ రైలు శనివారం మధ్యాహ్నం 12.30 నల్లగొండకు రానున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ రైల్వే స్టేషన్‌లో రైలు ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నామని, పట్టణ ప్రముఖులు 12 గంటల వరకు రావాలని కోరారు.

చిట్యాలలో ఆగనున్న వందే భారత్ రైలు

చిట్యాల : భారత ప్రధాని మోదీ శనివారం ప్రారంభించనున్న సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వందే భారత్ రైలు చిట్యాల రైల్వే స్టేషన్‌లో మధ్యాహ్నం 12 గంటలకు కాసేపు ఆగుతుందని రైల్వే స్టేషన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ శుక్రవారం తెలిపారు. వందే భారత్ రైలుకు స్వాగతం పలికేందుకు ప్రజలంతా రావాలని కోరారు.

కస్తూరిబా పాఠశాలపై పట్టింపేదీ?

- సిబ్బంది.. ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం
- పాఠశాలలో ఆగంతకుడి చొరబాటుతో విద్యార్థినుల్లో భయాందోళన
- కానరాని పారిశుద్ధ్య చర్యలు

కొండమల్లేపల్లి : అద్దె రేకుల షెడ్‌లో.. అరకొర వసతులు.. దీనికి తోడు సిబ్బందికి, ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం.. ఇన్ని అసౌకర్యాల నడుమ నడుస్తోంది మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల. సిబ్బంది, ఉద్యోగుల పట్టింపులేకపోవడం, నామమాత్రపు వసతుల మధ్య బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు విద్యార్థినులు. తాజాగా ఓ ఆగంతకుడు విద్యార్థినులు ఉండే గదిలోకి చొరబడడంతో విద్యార్థినులు మరింత తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే పాఠశాలలో వసతులు, విద్యార్థినులు పడుతున్న సమస్యలు ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి.

అద్దె షెడ్డులో.. అరకొర వసతులతో..

మండల కేంద్రంలోని ఓ అద్దె షెడ్డులో నిర్వహిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయనే విమర్శలు ఉన్నాయి. నెలకు రూ.18వేలు అద్దె చెల్లిస్తున్నా ఈ అద్దె భవనంలో ప్రస్తుతం 187మంది విద్యార్థినులు ఉంటున్నారు. పాఠశాల లోపల భాగంలో చెత్తాచెదారం ఉండడంతో పాటు మురుగునీటితో దుర్వాసన వెదజల్లుతుందని విద్యార్థినులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సరిగా ఉడికి ఉడకని అన్నం పెట్టడంతో తాము అనారోగ్యం పాలవుతున్నామని



పాఠశాల ఆవరణలో నిలిచిన మురుగునీరు

విద్యార్థినులు వాపోతున్నారు. ఇటీవలనే అనారోగ్యం పాలైతే గుట్టుచప్పుడు కాకుండా ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నట్లు పలువురు విద్యార్థినులు వాపోతున్నారు.

సిబ్బంది, ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం..

ఇక్కడ పని చేసే సిబ్బంది.. ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం కారణంగా విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అష్రఫ్ ఉన్నిసా బేగం సక్రమంగా విధులు హాజరు కారనే విమర్శలు ఉన్నాయి. వారంలో రెండు రోజులు రాత్రి డ్యూటీ చేస్తే మిగతా నాలుగు రోజులు పాఠశాలకు రాదని, విధులకు హాజరు కాకున్నా రిజిస్టర్‌లో సంతకాలు పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఆగంతకుడి చొరబాటుతో ఉలిక్కిపడిన విద్యార్థినులు..

మంగళవారం అర్ధరాత్రి ఓ ఆగంతకుడు పాఠశాలలో విద్యార్థినులు ఉండే గదిలోకి చొరబడ్డాడు. దీంతో విద్యార్థినులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. 9వ తరగతి విద్యార్థినుల డార్మెటరీ గదిలో ప్రవేశించిన ఆగంతకుడు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విద్యార్థినులు కేకలు వేయడంతో పరారయ్యాడు. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు సైతం భయాందోళనకు గురవుతున్నారు. తమ పిల్లల రక్షణ పట్ల సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.



పాఠశాలలో పేరుకుపోయిన చెత్తాచెదారం

ఉన్నతాధికారులకు నివేదించాం



ఇక్కడ జరుగుతున్న పరిణామాలను ఉన్నతాధికారులకు నివేదించాం. రేకుల షెడ్డు కాకుండా వేరే భవనం కోసం సంవత్సరం నుంచి వెతుకుతున్నాము. కోల్‌ముంతలపహాడ్ గ్రామ పరిధిలో నూతన భవన నిర్మాణం జరుగుతుంది. భవన నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తీరుతాయి. స్పెషల్ ఆఫీసర్‌పై వచ్చిన ఫిర్యాదులపై మెమో జారీ చేశాం. తదుపరి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– సరిత, జీసీడీఓ

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1,53,655 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 38,689 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా దామరచర్ల మండల వ్యాప్తంగా 24 మందికి మంజూరైన రూ.10.24లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. ఆరోగ్య తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి,



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు కందుకూరి వీరకోటిరెడ్డి, జెడ్పీటీసీ లలితహాతీరాంనాయక్, ఎంపీపీ ధీరావత్ నందినిరవితేజ, మైనార్టీ నాయకులు యూసుఫ్, ఖాసీం, మండల కోఆప్షన్ సభ్యుడు నాగుల్‌మీరా, నాయకులు దారగాని వెంకటేశ్వర్లు, పడిగపాటి పెదకోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, బాలలక్ష్మీ సత్యనారాయణ, లింగారెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, గోపి, రఫి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికార సాధనకు కలిసిరావాలి

నల్లగొండ టౌన్ : రాబోయే ఎన్నికల్లో రాజ్యాధికారాన్ని సాధించడానికి ప్రతిఒక్కరూ కలిసిరావాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో పలువురు నాయకులు బీఎస్పీలో చేరారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అలుగుబెల్లి వేణుగోపాల్‌రెడ్డి, నకిరేకల్‌కు చెందిన స్వామి ఆధ్వర్యంలో వివిధ పార్టీల వారు బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్‌చౌహాన్, ప్రధాన కార్యదర్శి జాడి రాజు, సాంబశివగౌడ్, నర్ర నిర్మల, కిరణ్, కవిత పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే నోముల భగత్

మాడుగులపల్లి : గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని గార్లకుంటపాలెంలో పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ జొన్నలగడ్డ విజయాశ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రూ.20లక్షలతో పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించి నందనవనాలుగా తీర్చిదిద్దుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రజితానరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పిచ్చిరెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, నిడమనూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాసీం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, కృపాకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత బీఆర్ఎస్‌దే

సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని కన్నెకల్ గ్రామంలో శుక్రవారం 10గ్రామాల పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 30ఏళ్ల పదవులు అనుభవించిన కొందరు ఈ ప్రాంతానికి చేసింది శూన్యమని పరోక్షంగా మాజీ సీఎల్పీ నేత జానారెడ్డిని విమర్శించారు. అనంతరం నారాయణపురం మత్స్యకారులకు ఆయన గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.



మాడుగులపల్లి : సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

కార్యక్రమంలో ట్రికార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి, ఎంపీపీ పోకల శ్రీవిద్య, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, నాయకుడు చేకూరి హనుమంతరావు, రవి, మండల అధ్యక్షుడు బాబయ్య, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీల కార్యకర్తలు శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీల కార్యకర్తలంతా బీఆర్ఎస్‌లో చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పులిమామిడి సర్పంచ్ మాలే వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బూరుగు వెంకటేశం, నాయకులు ఇరుగంటి నాగయ్య, వెంకటాచారి, కోటయ్య, హాలియా పట్టణం ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, రావిల్ల చెన్నయ్య తదితరులు ఉన్నారు.



హాలియా : పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

దేశ రాజకీయాల్లో కేసీఆర్ పాత్ర కీలకం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి : దేశ రాజకీయాల్లో తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ పాత్ర కీలకం కానుందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పస్నూరి యుగేందర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, కడారి అంజయ్య, నేనావత్ రాంబాబు, ఎంపీపీలు మాధవరం సునీతాజనార్దన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, వెల్గూరి వల్లపురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీనివాస్‌రావు, నాగార్జున్‌రెడ్డి, నాయకులు ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్, నాయిని రవీందర్‌రెడ్డి, గంధం సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి : ఆలయ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, సభ్యులు

దైవచింతనతో మానసిక ప్రశాంతత

చింతపల్లి : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మధనాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయ చైర్మన్‌గా గండికోట శ్రీనివాస్, ధర్మకర్తలుగా కాసాని జంగయ్య, పడాల లింగయ్య, మారగోని యాదయ్య, మొక్తాల భిక్షమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, ఉజ్జిని నరేందర్‌రావు, మాస భాస్కర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

తిరుపతయ్య మృతి బాధాకరం

డిండి : మండలంలోని దాసరినెమలిపూర్ గ్రామ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు పసునూరి తిరుపతయ్య మృతి బాధాకరమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం గ్రామంలో తిరుపతయ్య మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్‌లు శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్‌రావు, భాస్కర్‌రెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లు

మిర్యాలగూడ టౌన్ : సాగర్ ఆయకట్టులో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో మిల్లర్లు సిండికెట్‌గా మారి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్, రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, బంటు సైదులు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోతలు ప్రారంభమైన 10రోజుల పాటు మిల్లర్లు క్వింటాకు రూ.2,450 కొనుగోలు చేశారని, వరి ధాన్యం అధికంగా రావడంతో క్వింటాకు రూ.250తగ్గించడం దారుణమన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతిపై మిల్లర్లకు ఉన్న ఆసక్తి ఈ ప్రాంత రైతులపై లేకపోవడం దురదృష్టకరమన్నారు. కోదాడ, వాడపల్లి, నాగార్జునసాగర్ ప్రాంతాల్లోని చెక్‌పోస్టుల వద్ద సరైన నిఘా లేకపోవడంతో పాటు మిల్లర్లు చెక్‌పోస్టుల వద్ద ఉండే అధికారులు, మిల్లర్లతో మిలాకత్ అయి లాలూచి పడటంతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చలమల సీతారాంరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి వెంకట్‌రెడ్డి, విద్యాసాగర్, శ్యాం, గిరి, జానకిరెడ్డి, అంతయ్య, శివకుమార్ తదితరులున్నారు.

మత సామరస్యానికి ప్రతీక ‘రంజాన్’



పెద్దఅడిశర్లపల్లి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎస్ఐ రంజిత్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని ఎస్ఐ రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్‌కు చెందిన ముస్లిం వ్యాపారీ షేక్ షంషీర్‌అలీ 100మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లింలు షేక్ ఇబ్రహీం, వలి, గాలీబ్, మస్తాన్‌అలీ, నిరంజన్, రిజ్వాన్, మున్నా, గుడిపల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి పట్టణంలోని మస్జీద్‌ఏ సరాయే మీరాలంలో 36వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జ్, స్వర్ణకారుల సంఘం పట్టణ మాజీ అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.అస్లాం, 46వ వార్డు కౌన్సిలర్ సలీం, ఏఐఎఫ్‌బీ జిల్లా అధ్యక్షుడు ఎండీ.సమీఖాద్రి హాజరై మాట్లాడారు. ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్వర్ణకారుల సంఘం సభ్యులు షేక్ ఖలీల్, షేక్ బాష ఆధ్వర్యంలో హరీస్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరీముల్లా, యూసుఫ్‌అలీ, మున్నాన్, జానీ, నాహిద్, జహంగీర్ అలీ, ఆరీఫ్ నజీర్, ముజీబ్, ఆయాజ్, గఫార్, మోహిద్, కరీం, రిజ్వాన్, అలీ, బషీర్, హంజా, అబ్బాస్, హబీబ్, వాజిద్‌అలీ, ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

రెండోవిడతలో ప్రతిఒక్కరికీ అవకాశం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్

మిర్యాలగూడ టౌన్ : 18ఏళ్లు నిండి నూతనంగా గొర్రెల పెంపకందారుల సహకార సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి కూడా రెండో విడత గొర్రెల పంపిణీలో అవకాశం కల్పించాలని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండో విడత గొర్రెల పంపిణీకి సీఎం అంగీకరించడం హర్షణీయమన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికి ఆసరా పింఛన్లు రూ.5వేలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు అవకాశాన్ని కల్పించాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు గడ్డమీది సైదులుయాదవ్, చిట్లంకి మల్లేష్‌యాదవ్, లెంకల నాగరాజుయాదవ్, కుంటిగొర్ల కోటయ్యయాదవ్, సైదులు యాదవ్, రాచకుంట్ల కోటేష్‌యాదవ్, నాగరాజుయాదవ్, యర్రయ్యయాదవ్, పెద్దమల్లయ్య, వెంకన్న, శంకర్, శ్రీనువాస్ తదితరులున్నారు.

ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలి

వేములపల్లి : ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామశివారులో గల మిరియం అనాథ ఆశ్రమ పాఠశాలలో గుడ్ ఫ్రై డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ఆశ్రమ పాఠశాలలోని పిల్లలకు, రైస్‌మిల్లుల్లోని కార్మికులకు, రైతులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హరిప్రసాద్, శ్రీను, అశోక్, నాగేశ్వర్‌రావు, జావిద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రై డే వేడుకలు

దేవరకొండ : నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం గుడ్ ఫ్రై డే వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు సందేశాలను బోధించారు. పట్టణంలోని షాలోం ఆశ్రమ చర్చిలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. యేసుక్రీస్తు సిలువ మీద పలికిన ఏడు మాటలను సంఘ సభ్యులు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా సంఘ కాపరి, పాస్టర్ మేలింగి ఆషేర్ క్లారిటన్ మాట్లాడారు. క్రీస్తు బోధనలను వినిపించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో రెవరెండ్ మేలింగి రత్నం, అరుణ రత్నం, క్రైస్తవులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బాపూజీనగర్ సమీపంలో గల దుబ్బతండాలో శుక్రవారం గుడ్ ఫ్రై డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హౌజ్ ఆఫ్ ప్రేయర్, విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ ఏసుక్రీస్తు సిలువను తన భుజంపై పెట్టుకొని తండాలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు రమాబాయి, డేవిడ్, సుధారాణి, అమృత, సెల్వీ, వీణారాణి, సంధ్య, లక్ష్మ య్య, బి.శ్రీనివాస్, మల్సూర్, కోటయ్య, శ్యాంసుందర్, ప్రదీప్‌రెడ్డి, లింగయ్య, సోమేశ్వర్ ఉన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల విజయమేరి చర్చిలో గుడ్ ఫ్రై డేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదర్స్ ప్రభాకర్, ప్రతాప్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలిశౌరి, జార్జిరెడ్డి, జోసఫ్, రాజారెడ్డి, ఫాతిమా, రెజినా, సునీత, క్రైస్తవులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ఈస్టర్ క్రైస్తవులకు అతి పెద్దపండుగ అని పాస్టర్ ఎడ్ల రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ప్రభువైన క్రీస్తు పరమపదించిన తర్వాత ఆయన అనుమాయులు నిరాశ నిస్సహాయతల మధ్య కొట్టుమిట్టాడుతుంటే దాన్నిచూడలేక యేసు మళ్లీ ప్రాణాలతో వచ్చారన్నారు. దీంతో ప్రజలు శుక్రవారం హర్షోల్లాసం ప్రకటించి ఆనందంలో మునిగి తేలియాడారని అన్నారు. యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడుమాటల గురించి మాట్లాడారు. ప్రతి యేడాది ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ముఖ్యమైన పండుగగా జరుపుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డెలిగేట్ జి.లూథర్, పిల్లిసిమోను, వై.విజయ్, వెంకటేశ్వర్లు, ప్రేమ్‌చంద్, సన్ని, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి : మిరియం పాఠశాలలో అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్




దేవరకొండ : షాలోం చర్చిలో మాట్లాడుతున్న పాస్టర్ ఆషేర్ క్లారిటన్



నాగార్జునసాగర్ : హిల్‌కాలనీలోని లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



మిర్యాలగూడ టౌన్ : దుబ్బతండా వద్ద సిలువతో ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్ హన్యానాయక్



కొండమల్లేపల్లిలోని విజయమేరి చర్చిలో ప్రార్థనలు